



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూలై 24, 2026 సంపుటి : 2 సంచిక : 282 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# గ్లోబరీనా

## ముమ్మాటికీ కేటీఆర్ బినామి సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జులై 23 :** గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు.

2లో..

# తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు

- ఆధునీకరణ పనులు పరిశీలించిన సిఎం రేవంత్
- నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశం



**హైదరాబాద్,జూలై23 :** తెలంగాణ శాసనసభ భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రితో కలిసి మరమ్మతు పనులను పరిశీలించారు.



# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

- ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,జూలై23 :** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు.

2లో

## ఎల్‌నినోతో రాష్ట్రంలో

# తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



**సిద్దిపేట,జూలై23 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు.

మిగతాద్ది 2 లో



# డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

- సర్వీస్ తుపాకీతో కాల్చుకున్నట్లు గుర్తింపు
- సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,జూలై23 :** నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు.

# గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- » క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- » రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక



2 లో

**హైదరాబాద్,జూలై23 :** 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్

# మంతర్ రాజకీయాలు

- » గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా
- » టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు
- » కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



2 లో

**న్యూఢిల్లీ,జూలై23 :** జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు.



## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట

## పేరు మార్చుకుని పెత్తనం

# చేస్తున్న గ్లోబరీనా

- దానితో కెటిఆర్‌కు ప్రత్యక్ష సంబంధాలు
- ఆ సంస్థ నిర్మించిన ఫామ్‌హౌజ్‌లోనే కెటిఆర్ మకాం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆరోపణ



2లో..

**హైదరాబాద్,జూలై 23 :** సిఓ ఇఎంటి సంస్థ తెలంగాణలోనే పుట్టిందని, ఆ సంస్థతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఆ సంస్థ నిర్మించిన ఫామ్‌హౌస్‌లోనే కేటీఆర్ ఉంటున్నారని, సంస్థకు సంబంధించిన భూములు కూడా ఆయన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 2019లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు గ్లోబరీనా సంస్థకు అక్రమంగా టెండర్లు కేటాయించారని, ఆ సంస్థపై జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌టీయూ కాకినాడలో కేసులు నమోదైనా చర్యలు తీసుకోలేదన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి లేకుంటే మీరే తొలగి పోవాల్సి వస్తుంది

- » ప్రధాని మోడీకి అభిజిత్ దీప్కే హెచ్చరిక



2లో..

**న్యూఢిల్లీ,జూలై23** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని ప్రధాని మోదీని కాక్రోచ్ జనతా పార్టీ ప్రెసిడెంట్ అభిజీత్ దీప్కే గురువారం మరోసారి కోరారు. కేంద్రం స్పందించని పక్షంలో ఈ రాజీనామాల పర్వం ప్రధాని మోదీ వరకూ చేరుతుందని వ్యాఖ్యానించారు. 'మోదీ జీ.. మిమ్మల్ని మరోసారి అభ్యర్థిస్తున్నా.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమోదించండి. లేకపోతే ఇది ఆయన రాజీనామాకే పరిమితం కాదు. మీ రాజీనామా వరకూ వస్తుంది' అని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌కు కేంద్రం ఇంకా ఎందుకు అండగా ఉంటోందని అభిజీత్ దీప్కే ప్రశ్నించారు.

# కాళేశ్వరం అవినీతికి అండగా రేవంత్ చర్యలు

- కెసిఆర్‌ను కాపాడుతున్నది సిఎం రేవంతే
- 30 నెలలుగా చర్యలు తీసుకోక పోవడంపై అనుమానాలు
- నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శలు



2లో..

**న్యూఢిల్లీ,జూలై23 :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఈ 30 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సందేహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం సీబీఐ విచారణకు ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ సీఎంను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గురువారం న్యూఢిల్లీలో బీజేపీ ఎంపీ మాట్లాడుతూ.. రూ.30 వేల కోట్ల విలువైన పనులు జరిగిన తర్వాత ఎన్డీఎస్ఏ దగ్గరకు వచ్చారని తెలిపారు.




మిగతాది 2లో

# పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**న్యూఢిల్లీ,జూలై23 :** పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూలై 24, 2026

## డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'ఏదైనా తప్పు చేసి ఉంటే నేను మాత్రమే చేశాను. నా భార్య, పిల్లలు ఏ తప్పూ చేయలేదు. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచివాళ్లు. నేను చనిపోయిన తర్వాత ఎవరైనా నా భార్యను పిల్లల్ని వేధించినా, హింసించినా దెయ్యమై వదిలిపెట్టను. ఎందుకంటే వాళు అంటే నాకు చాలా ఇష్టం. అమ్మని, అక్కని జాగ్రత్తగా చూసుకో' అంటూ కొడుకుకు సూచిస్తూ డైరీలో స్వామి సూసైడ్ నోట్ రాశారు. కానిస్టేబుల్ బలవన్మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కానిస్టేబుల్ మృతదేహాన్ని డీజీపీ కార్యాలయం నుంచి ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ అధికారులు అక్కడకు చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. కానిస్టేబుల్ స్వామి రాసిన సూసైడ్ నోట్‌పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే స్వామి సూసైడ్‌కు బెట్టింగ్ కారణమని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్వామి కుటుంబసభ్యులు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

మొదటిపేజీ తరువాయి

బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.

బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి

ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷–లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

మొదటిపేజీ తరువాయి

పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్–ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు! పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## పేరు మార్చుకుని పెత్తనం చేస్తున్న గ్లోబరీనా

మొదటిపేజీ తరువాయి

26 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వ్యవస్థపై అప్పటి ప్రభుత్వం స్పందించలేదని, దీనిపై కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని బీఆర్ఎస్ ఖండించలేదని, బీజేపీని ప్రశ్నించే ధైర్యం కూడా ఆ పార్టీకి లేదని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ మహాధర్నా చేపట్టడం సిగ్గుచేటని విమర్శించారు. శాంతియుతంగా నిరసనలు చేపడితే ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించదని, కానీ

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొత్త పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేసి సీబీఎస్ఈతో కూడా వ్యవహరిస్తోందని బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఇప్పుడు విద్యార్థుల కోసం పోరాడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కూడా కేటీఆర్ ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో పేపర్ లీకేజీలు ఎక్కువగా జరిగాయని విమర్శించారు. ఇదిలా ఉంటే.. కేటీఆర్ బర్త్‌డే వేడుకలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బల్మూర్ వెంకట్. కేటీఆర్ తన పుట్టిన రోజు కోసం పదిరోజుల ముందే దుబాయ్ వెళ్లారని, అక్కడ సినీ పరిశ్రమకు చెందిన కొందరితో కలిసి బర్త్‌డే పార్టీ జరుపుకున్నారని అన్నారు. దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత మూడు రోజుల పాటు పూర్తిగా రెస్ట్ మోడ్‌లో ఉన్నారని, ఆ తర్వాత ఒక్కసారిగా విద్యార్థుల ధర్నా పేరుతో డ్రామా ప్రారంభించారని బల్మూరి వెంకట్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని ఆయన సూచించారు.

## పార్లమెంటులో ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి

నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

## కాళేశ్వరం అవినీతికి అండగా రేవంత్ చర్యలు

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ. లక్ష కోట్లు నీళ్లలో పోయాయని కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్‌లో చెప్పారని గుర్తు చేశారు. రూ. లక్ష కోట్లు ముంచిన

కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్, కేటీఆర్ దోచుకున్న పైసలను ప్రస్తుతం వారి నుంచి సీఎం రేవంత్ దోచుకుంటున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఎంత తీసుకున్నాడు.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎంత ఇచ్చాడని ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. తెలంగాణలో సాగు, తాగు, థర్మల్ పవర్ ప్లాంట్లకు నీరు అందడం లేదని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల సంపద లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఏం చేద్దామను కుంటున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి చేసినవారు, ప్రస్తుతం కాపాడే వ్యక్తి బాగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కానీ మధ్యలో రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. 2023లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. 2019లోనే మూడు బ్యారేజీల వద్ద పనులు ప్రారంభించిన వెంటనే పగుళ్లు వచ్చాయని పేర్కొందని తెలిపారు. 2023, అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ వద్ద పిల్లర్లు ఇసుక కారణంగా కుంగిపోయాయని ఎన్డీఎస్ఏ వివరించిందని అన్నారు. డీపీఆర్ అనుమతులు లేకుండానే కాళేశ్వరం నిర్మించారని విమర్శించారు. ఈ బ్యారేజీలను ముందస్తు ప్రణాళిక ప్రకారం కాకుండా వేరే చోట నిర్మించారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు కమిషన్లు ఇవ్వాలనే ఆతృతతో ఆగం ఆగంగా నిర్మించారని తెలిపారు. డిజైన్లు ఎందుకు మార్చారు.. అందుకు సంబంధించిన ÷ళ్లు అడిగితే జవాబు ఇవ్వలేదని బీజేపీ ఎంపీ మండిపడ్డారు. అన్నారం, సుందిళ్ల కూడా మేడిగడ్డ మాదిరిగానే ఉన్నాయని అన్నారు. మూడు బ్యారేజీలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన చోట తిరిగి రిపేర్లు చేయాలని ఎన్డీఎస్ఏ సూచించిందని వివరించారు.

## ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి లేకుంటే మీరే తొలగి పోవాల్సి వస్తుంది

మొదటిపేజీ తరువాయి

'దేశంలోని కోట్ల మంది విద్యార్థుల కంటే ఒక విఫల, అసమర్థ మంత్రి ఎక్కువ కాదు కదా? ఒక వేళ మంత్రే ముఖ్యమని భావిస్తే దేశంలో మీకెవరూ ఓటు వేయబోరన్న విషయాన్ని మర్చిపోవద్దు' అని అన్నారు. నీట్ పేపర్ లీక్‌పై చర్చకు కేంద్రం మరోసారి ఆహ్వానించగా సీజేపీ తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎలాంటి చర్చైనా జంతర్‌మంతర్ వద్ద లేదా మరో తటస్థ వేదికపై జరగాలని సీజేపీ స్పష్టం చేసింది. ఇక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామన్న ప్రధాని ప్రకటనపై కూడా సీజేపీ ప్రతినిధి స్పందించారు. ఇలాంటి ప్రకటనలతో ఏ ప్రయోజనం ఉండదని అన్నారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మినహా తాము మరొకటి ఆశించట్లేదని స్పష్టం చేశారు.

## తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు

మొదటిపేజీ తరువాయి

పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు.సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. శాసనసభ భవనం ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చవలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగాలు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం పేదోడు కూడా హైదరాబాద్ నడిబొడ్డులోనే గౌరవంగా జీవించాలనే భావనతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ భూములను ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తూ పేదలకు శాశ్వత భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిపైనా బీఆర్ఎస్ విషప్రచారం చేస్తోంది.పేదోడు హైదరాబాద్‌లో ఉండకూడదా? నగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్లు నిర్మించకూడదా? ప్రభుత్వ భూములు కొద్దిమంది కోసం మాత్రమేనా? పేదల కోసం వినియోగిస్తే ఎందుకింత కడుపుమంటని అన్నారు. పేదోడిపై తుపాకి పెట్టి రాజకీయాలు చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం. బీఆర్ఎస్ చేస్తున్న విష ప్రచారాలను, కపట నాటకాలను హైదరాబాద్ మహానగర ప్రజలు గమనించాలి, పేదల సంక్షేమాన్ని అడ్డుకునే రాజకీయాలను తిప్పికొట్టాలన్నారు. హైదరాబాద్‌లో సొంత ఇల్లు లేని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో నాణ్యమైన గృహాలను అందించడమే లక్ష్యం. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ టవర్స్ గా మార్చి విక్రయిస్తారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల ప్రకారమే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. లబ్దిదారుల మీద ఆర్థిక భారం తగ్గించడానికి ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇస్తోంది. ఇది అమ్మకం కాదు, ప్రభుత్వ ఆర్థిక సహకారం. లబ్దిదారుడి వాటా అన్ని ప్రాంతాల్లో రూ.6 లక్షలు మాత్రమే. ఎ÷–లాట్ల మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారంభించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు.

క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బిసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం. ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల మీద బిఆర్ఎస్ కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# రెండవ వివాహం చట్ట వ్యతిరేకం కావచ్చు..కానీ అనైతికం కాదు

## తీర్పు చెప్పిన హిమాచల్ హైకోర్టు.. సుప్రీంకోర్టు

బోయిని సత్యనారాయణ, అడ్వకేట్







మొదటి భార్య జీవించి ఉండగా చేసుకున్న రెండవ వివాహం హిందూ వివాహ చట్టం ప్రకారం చెల్లనప్పటికీ (Illegal/Invalid), దానిని 'అనైతికం' (Immoral) అని చెప్పలేమని హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన, భర్తపై ఆధారపడిన రెండవ భార్యను సమాజంలో బేసహారాగా, నిస్సహాయంగా వదిలేయలేమని, ఆమెకు ఫ్యామిలీ పెన్షన్ పొందే హక్కు ఉందని కోర్టు స్పష్టం చేసింది.

» ఈ తీర్పు యొక్క పూర్తి వివరాలు

» కేసు నేపథ్యం

హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఉర్మిళా దేవి అనే మహిళకు సంబంధించిన కేసు ఇది.
ఒక ప్రభుత్వ ఉద్యోగి తన మొదటి భార్య "రేష్మ దేవి" జీవించి ఉండగానే 1987లో "ఉర్మిళా దేవి"ని రెండవ వివాహం చేసుకున్నారు.
ఈ రెండవ వివాహం ద్వారా వారికి ఇద్దరు కుమారులు జన్మించారు.

**» సదరు ఉద్యోగి మరణించిన తర్వాత, ఉర్మిళా దేవి కుటుంబ పెన్షన్..ఖీఱఎఱశ్రీఎ ్రావఅంఱశీఅ కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (జజూ) పెన్షన్ రూల్స్, 1972 లోని రూల్ 54(13) ప్రకారం, మొదటి భార్య ఉండగా చేసుకున్న రెండో పెళ్లి చట్టబద్ధం కాదు కాబట్టి పెన్షన్ ఇవ్వలేమని ప్రభుత్వం ఆమె దరఖాస్తును 2022లో తిరస్కరించింది.**

తీర్పుఈ తిరస్కరణను సవాలు చేస్తూ ఉర్మిళా దేవి హైకోర్టు సింగిల్ బెంచ్‌ను ఆశ్రయించగా, ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది.
దీనిపై హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది.
చీఫ్ జస్టిస్ జి.ఎస్. సంధావాలియా, జస్టిస్ బిపిన్ చందర్ నేగి లతో కూడిన డివిజన్ బెంచ్, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ కింది ముఖ్యమైన వ్యాఖ్యలు చేసింది.

**» రెండవ వివాహం చట్టవిరుద్ధం కానీ అనైతికం కాదు**

హిందూ వివాహ చట్టం, 1955 లోని సెక్షన్ 5(i) ప్రకారం మొదటి భార్య ఉండగా చేసుకునే రెండో పెళ్లి చట్టపరంగా చెల్లదు. కానీ భారతదేశంలో చట్టాలు రాకముందు నుంచే ఇటువంటి వివాహాలు సమాజంలో జరుగుతున్నాయని, అందువల్ల ఈ బంధాన్ని 'అనైతికం' అని ముద్ర వేయలేమని కోర్టు పేర్కొంది.

**సుదీర్ఘ సహజీవనం ..Long Cohabitation**

**» ఒక పురుషుడు, స్త్రీ భార్యాభర్తలుగా దశాబ్దాల పాటు కలిసి జీవించినప్పుడు, ఆ బంధానికి చట్టబద్ధమైన పవిత్రత ఉన్నట్లుగానే భావించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన పాత తీర్పులను హైకోర్టు ఉటంకించింది.**

**సామాజిక న్యాయం – మహిళా సాధికారత**

**» చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో బలహీనవర్గాలకు న్యాయం చేయడం. ఆర్థికంగా భర్తపైనే ఆధారపడిన రెండవ భార్యను, భర్త మరణానంతరం దిక్కులేనిదానిగా వదిలేయడం సామాజిక న్యాయం అనిపించుకోదని కోర్టు అభిప్రాయపడింది.**

మొదటి భార్య హక్కులకు భంగం లేదు
ఈ కేసులో మొదటి భార్యకు పిల్లలు లేరు. అంతేకాకుండా ఈ పెన్షన్ మంజూరు చేయడం వల్ల ఎవరి హక్కులకూ భంగం వాటిల్లడం లేదని కోర్టు గుర్తించింది.

**» హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ఈ తీర్పు ద్వారా రెండవ వివాహం సాంకేతికంగా శూన్యం..ఎశీఱ అయినప్పటికీ, మానవీయ కోణంలో మరియు సామాజిక భద్రత దృష్ట్యా రెండవ భార్యకు పెన్షన్ వంటి ఆర్థిక ప్రయోజనాలను నిరాకరించలేము" అని స్పష్టం చేసింది.**

ప్రభుత్వం మూడు నెలల లోపు "ఉర్మిళా దేవి"కి రావాల్సిన పెన్షన్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో 6% వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని కోర్టు ఆదేశించింది.
సంక్లిష్టమైన విషయ నిర్ధారణ చేసేటప్పుడు కోర్టులు ఇటు చట్టాన్ని అటు సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని తీర్పులు ఇస్తాయి.
కేసులతో కోర్టులకు వచ్చే వాదులు, ప్రతివాదులు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాల్సి ఉంటుందని చాలా తీర్పులు వెల్లడిస్తున్నాయి.
ఒక తీర్పుకు, ఇంకొక తీర్పు భిన్నంగా కనిపించినప్పటికీ సామాన్యులకు తీర్పు లోని విభిన్నత కనిపించదు.
ఒకవేళ ఒక తీర్పులో కోర్టు కొన్ని విషయాలను విస్మరించినప్పటికీ, పై కోర్టులో న్యాయ సమీక్ష జరుగుతుంది.
ఈ వ్యవహారాలలో ఆలస్యం జరుగుతుంది అనిపించినప్పటికీ, కోర్టులు ఎవ్వరికి ఉద్దేశపూర్వక అన్యాయం చేయవు.
మన భారత దేశ న్యాయ వ్యవస్థలో ఈ సుగుణం కనిపిస్తూ ఉంటుంది.
ఒక ఒక వ్యక్తి తనకు మొదటి భార్య ద్వారా సంతానం కలగనప్పుడు, లేదా భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు.. తన వారసుల కొరకు రెండవ వివాహం చేసుకొనడం నైతికత కిందికి వస్తుంది.
మొదటి భార్య అంగీకారంతో రెండవ వివాహం చేసుకోవడం పూర్తి ధర్మబద్ధం అవుతుంది.

**» ఉన్నత న్యాయస్థానాల తీర్పులోని మానవీయకోణాన్ని విస్మరించి భౌతిక కోరికలు తీర్చుకోవడానికి చేసుకునే రెండవ పెళ్లిళ్ల సమర్ధనీయం కాదు.. శిక్షార్హం కూడా అవుతుంది.**

**» సామాజిక చట్టబద్ధమైన నిర్దేశాలకు లోబడి చట్టం పనిచేస్తుంది.ధర్మం సామాజిక న్యాయం దీనికి భిన్నంగా కనిపిస్తుంది కానీ చట్టంలోని అంతర్లీన సామాజిక న్యాయ సూత్రం వీటికి సమాంతరంగా నడుస్తుంది.**

చట్టం సమర్థిస్తుందని రెండవ వివాహం చేసుకోవడం ఒక హక్కుగా భావించి అనైతిక ప్రవర్తన తో బతికే వాళ్ళు శిక్షార్హులు అవుతారు.

# సంతానలేమిపై అపోహలు వీడాలి

**▪ దేశవ్యాప్తంగా 'ఓయాసిస్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ డ్రైవ్స్' ప్రారంభం**

**▪ పురుషుల్లోనూ సమస్యలు ఉండొచ్చు.. సకాలంలో చికిత్సతో సంతానం సాధ్యమే: నిపుణులు**







**కరపత్రం ప్రతినిధి వరంగల్–హైదరాబాద్, జూలై 23**
సంతానలేమిపై సమాజంలో నెలకొన్న అపోహలను తొలగించి, శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు ప్రముఖ ఫెర్టిలిటీ సేవల సంస్థ ఓయాసిస్ ఫెర్టిలిటీ దేశవ్యాప్తంగా 'ఓయాసిస్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ డ్రైవ్స్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారతదేశంలో తొలిసారిగా ఈ తరహా జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ వెల్లడించింది. సంతానలేమికి సంబంధించిన సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు, సకాలంలో నిపుణులను సంప్రదించేలా దంపతులను చైతన్యపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపింది.
ఈ సందర్భంగా ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ హెడ్ డాక్టర్ జి. దుర్గారావు, రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ, సంతానలేమి మహిళలకు మాత్రమే సంబంధించిన సమస్య కాదని, పురుషుల్లోనూ పలు ఆరోగ్య కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడే అవకాశం ఉందన్నారు. వివాహమైన ఏడాది పాటు సహజంగా గర్భం దాల్చకపోతే ఆలస్యం చేయకుండా ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించడం ఎంతో అవసరమని సూచించారు. ప్రస్తుత జీవనశైలి మార్పులు, పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆలస్య వివాహాలు, పర్యావరణ కాలుష్యం, హార్మోన్ల అసమతుల్యత, ఇతర ఆరోగ్య సమస్యల ప్రభావంతో సంతానలేమి కేసులు క్రమంగా పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. అయితే ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఐవీఎఫ్ (IVF), ఐయూఐ (IUI), ఐసీఎస్ఐ (ICSI), పీజీటీ–ఏ (PGT-A) వంటి అత్యాధునిక చికిత్సల ద్వారా వేలాది మంది దంపతులు తల్లిదండ్రులుగా మారుతున్నారని వివరించారు.
ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ప్రత్యేక సదస్సులు, నిపుణుల సలహా సమావేశాలు, ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు నిర్వహించనున్నట్లు సంస్థ వెల్లడించింది. సంతానలేమిపై ప్రజల్లో ఉన్న భయాలు, అపోహలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా దంపతుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొంది.
2009లో స్థాపితమైన ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 29 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోంది. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందంతో సంతానలేమి చికిత్సలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ, వేలాది కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నట్లు సంస్థ వెల్లడించింది. దీంతో ఈ జాతీయ అవగాహన కార్యక్రమానికి వైద్య వర్గాలతో పాటు ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోంది.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు.. తెలిపిన బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సోఫియా హసీఫ్ సిద్ధికి

**▪ యువతకు స్ఫూర్తి... ప్రజల మనిషి కేటీఆర్**

**కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 23**
బీఆర్ఎస్ అగ్రనేత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం – జూలై 24 సందర్భంగా బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సోఫియా హసీఫ్ సిద్ధికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోఫియా హసీఫ్ సిద్ధికి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిలో నిలిపి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మరింత బలోపేతం చేయడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడిగా కేటీఆర్ తన దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, ప్రజలతో మమేకమయ్యే నాయకత్వంతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, పార్టీ బలోపేతానికి నిరంతరం చేస్తున్న కృషి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ, రాష్ట్ర హక్కుల సాధన, ప్రజా సంక్షేమం కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని సోఫియా హసీఫ్ సిద్ధికి ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా భగవంతుడు కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని సోఫియా హసీఫ్ సిద్ధికి హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తూ.. కేటీఆర్ కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్

**▪ యువతకు స్ఫూర్తి... ప్రజల మనిషి కేటీఆర్**




**కరపత్రం ప్రతినిధి హనుమకొండ, జూలై 23**
బీఆర్ఎస్ అగ్రనేత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం – జూలై 24 సందర్భంగా బీఆర్ఎస్ బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పులి రజనీకాంత్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిలో నిలిపి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మరింత బలోపేతం చేయడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడిగా కేటీఆర్ తన దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, ప్రజలతో మమేకమయ్యే నాయకత్వంతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, పార్టీ బలోపేతానికి నిరంతరం చేస్తున్న కృషి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ, రాష్ట్ర హక్కుల సాధన, ప్రజా సంక్షేమం కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని రజనీకాంత్ ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా భగవంతుడు కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని పులి రజనీకాంత్ హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తూ.. మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు.. తెలిపిన పెంచికలపేట మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య ముదిరాజ్

**▪ కేటీఆర్ దూరదృష్టి నాయకత్వం యువతకు స్ఫూర్తి: దుగ్యాని**

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 23**




బీఆర్ఎస్ అగ్రనేత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం – జూలై 24 సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పెంచికలపేట మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య ముదిరాజ్ కేటీఆర్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుగ్యాని సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిలో నిలిపి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మరింత బలోపేతం చేయడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడిగా కేటీఆర్ తన దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, ప్రజలతో మమేకమయ్యే నాయకత్వంతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, పార్టీ బలోపేతానికి నిరంతరం చేస్తున్న కృషి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ, రాష్ట్ర హక్కుల సాధన, ప్రజా సంక్షేమం కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని దుగ్యాని సమ్మయ్య ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా భగవంతుడు కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని పెంచికలపేట మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తూ.. కేటీఆర్ కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నేతలు

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ, జూలై 23**
హనుమకొండ పర్యటనలో భాగంగా జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) వరంగల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ–పీసీసీ) ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీ ఈ.వి. శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ తదితరులు ఉప ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రితో వారు స్వల్పంగా చర్చించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ స్వాగత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆత్మీయ స్వాగతం పలికారు.

# ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినట్లు ప్రకటన


Board of Intermediate Education A.P.
Total Marks 483 FOUR EIGHTY THREE
Date 19-07-2002
VOID
Principal

भारतीय गैर न्यायिक
बीस रुपये Rs.20 TWENTY RUPEES
INDIA NON JUDICIAL
TELANGANA

here by state on oath as under
That I am the deponent therein as such I know the facts of this affidavit which deposing hereto.
1. I state that. I am Unfortunately lost my Original Board Of Intermediate Education Memo on 20-04-2026, issued by Govt. Jr. College, Jammikunta, while travelling in RTC Bus Huzurabad to Jammikunta. I am unable to trace it and it is lost beyond recovery. So, kindly I request you to consider this as my sincere request and accept this for the purpose of record.
Contd 2nd page

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జులై 23**
కరీంనగర్ జిల్లా, ఇల్లందకుంట మండలం, మల్లన్నపల్లి గ్రామానికి చెందిన చేరాల చిరంజీవి, తండ్రి మల్లయ్య, అను నేను హుజూరాబాద్ నుండి జమ్మికుంటకు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు (మెమోలు) దురదృష్టవశాత్తు పోగొట్టుకున్నాను.ఆ సర్టిఫికెట్ల కోసం అన్ని విధాలుగా వెతికినప్పటికీ లభించలేదు. అందువల్ల అవి శాశ్వతంగా పోయినట్లు భావించి, ఈ పత్రిక ప్రకటనను ప్రచురిస్తున్నాను. ఒకవేళ పై సర్టిఫికెట్లు ఎవరికైనా లభించినట్లయితే దయచేసి సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించగలరు లేదా నాకు తెలియజేయగలరు. వాటిని ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే అందుకు నేను ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడిని కాను.



# ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే జర్నలిస్టుల నిరసన ను విజయవంతం చేయాలి,

**జాతీయ కమిటీ సభ్యులు చుంచు ఐలయ్య**



భీమదేవ ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద టిడబ్ల్యూజేఎఫ్, ఐఎఫ్డబ్ల్యూజే ఆధ్వర్యంలో దేశవ్యాప్త జర్నలిస్టుల నిరసన కార్యక్రమం ఉంటుందని ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యులు చుంచు ఐలయ్య తెలిపారు. గతంలో రద్దు చేసిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై నిరసన ఉంటుందన్నారు. నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఐవీ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం






**కరపత్రం ప్రతినిధి కరీంనగర్, జూలై 23:**
కరీంనగర్ లయన్స్ క్లబ్ ఐవీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని అత్యంత దేశభక్తితో జరుపుకుంది. 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకం , దేశభక్తి ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించినందుకు క్లబ్‌ను అభినందించారు.ఐవీ ఉన్నత పాఠశాల చైర్మన్ పసుల మహేష్ సహకారంతో, కమటాల రామ్మోహన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల కోసం జాతీయ పతాకంపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ భాగస్వామ్య ధృవపత్రాలను కూడా అందజేశారు.సేవా కార్యక్రమాలలో భాగంగా, పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి క్లబ్ విద్యార్థుల కోసం కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించింది. పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపట్టి, పాఠశాల సిబ్బందికి పర్యావరణ అనుకూల వస్త్ర సంచులను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు మైదం శివకాంత్, బట్టు వినోద్, మేతుకు కృష్ణ చైతన్య, ముక్క శరత్ కృష్ణ, గుడిసె రాజేంద్ర ప్రసాద్, లయన్స్ సభ్యులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు హాజరయ్యారు.

# పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ని సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**కరపత్రం ప్రతినిధి పిడుగురాళ్ళ, జూలై 23**
పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కాలేజీని, దాని అనుబంధం ఆసుపత్రిని గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి బ్లాక్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు ఆమె పరిశీలించారు. అలాగే పరిశుభ్రత వైద్య సిబ్బంది పనితీరును సమీక్షించారు. రోగులకు నాణ్యమైన వైద్యం సేవలు అందించాలని వారికి సూచించారు. ప్రజల వద్ద నుండి భారీగా స్పందన వస్తుందని ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు తీసుకుంటున్నారని కలెక్టర్ శుక్లా మీడియాకు తెలిపారు.

# ఇల్లందకుంట మండల కేంద్రంలో పీఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.





**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జులై 23**
ఇల్లందకుంట మండల కేంద్రంలో నీట్ పరీక్ష పత్రాలు లీక్ అంశం పట్ల లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ , కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.నీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలిపిన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమ అరెస్టును ఖండిస్తూ పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.నీట్ (నీట్ ) పేపర్ లీకేజీ వ్యవహారంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, వారి పోరాటానికి సంఘీభావం తెలపడానికి వెళ్లిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా పీఎం నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళన నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ వంటి తీవ్రమైన అంశంలో బాధితులకు అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న పరీక్షల అవకతవకలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధిత విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ ని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాడుతుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లెల తిరుపతిరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ఇంగ్లే రామారావు, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, ఏలేటి రఘుపతి రెడ్డి, బక్కతట్ల రవీందర్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, వంగ రామకృష్ణ, ఎక్కటి మధుసూదనరెడ్డి, గంధం రవీందర్, మీద రాజయ్య, మూడేళ్ళ రమేష్, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, జిల్లెల సందీప్ రెడ్డి, గూడెపు ఓదేలు, గోలి కిరణ్, పరమేష్, కారింగిల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, మట్ట అరవింద్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, అకినేపల్లి వెంకటేష్, ఎడ్ల కిషన్రెడ్డి, పశునుటి అన్వేష్, ఆరే రమేష్ రెడ్డి, భోగం చిరంజీవి, రెడ్డి సారంగం, భోగం సాయిరాం, రావుల రాజబాబు, సామల రాజిరెడ్డి, ఇంద్రారెడ్డి, రేణికుంట్ల రవీందర్, కుమారస్వామి, ఐలయ్య, సామ శ్రీనివాస్రెడ్డి, రవీందర్ రెడ్డి, వంశీ, జలేందర్ రెడ్డి, తిరుపతి శంకర్, రాజయ్య, పెద్ద గట్టయ్య, చిన్న గట్టయ్య, అజ్గర్ పాషా, ఎండి లాల్, రాజు, మోహన్, కుమార్, అశోక్, గణేష్ రాకేష్, వంశీకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ జమ్మికుంటలో ఎన్ఎస్‌యూఐ నిరసన

**మోదీ, అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మల దహనం -- నీట్ వ్యవహారంపై కేంద్రాన్ని నిలదీసిన నాయకులు**






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 23:**
ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసిన కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జ్ జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.నీట్ పరీక్షల నిర్వహణలో తలెత్తిన వివాదాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా పరీక్షా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, పారదర్శక విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుండగా వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ఎస్‌యూఐ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు అజ్మత్, చేతన్ రెడ్డి, విక్రమ్, అలీ షరీఫ్, సాయి చరణ్, సాగర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: వొడితల ప్రణవ్

**బొంతుపల్లిలో బస్ సర్వీసు ప్రారంభం -- రూ.8 లక్షలతో నిర్మించిన కల్వర్టు ప్రారంభించిన ప్రణవ్**





**కరపత్రం ప్రతినిధి వీణవంక, జూలై 23:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో జమ్మికుంట--గద్దపాక బస్ సర్వీసును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.బస్ సర్వీసు ప్రారంభించిన అనంతరం ప్రణవ్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం సహా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలను అడిగి తెలుసుకోగా, పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని మహిళలు తెలిపారు. అంతకుముందు గ్రామంలో రూ.8 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు. ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల వ్యవసాయ భూములకు సాగు రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామస్థులు, రైతులు ఈ పనులను మంజూరు చేయించడంలో కృషి చేసిన ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని గుర్తు చేశారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థికంగా బలాన్ని చేకూర్చే చర్యలు చేపడుతున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జమ్మికుంట--గద్దపాక బస్ సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ బస్ సర్వీసు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ హక్కుల పరిరక్షణకు భూ భారతి-రీ సర్వే కీలకం

**విలాసాగర్ గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించిన ఆర్డీవో జల కుమారి**
**భూ రికార్డుల సవరణ, సర్వే ప్రక్రియలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారుల పిలుపు**






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 23:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో భూ భారతి-రీ సర్వే కార్యక్రమంపై గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులకు భూ సర్వే ప్రక్రియ, భూ రికార్డుల నవీకరణ, సరిహద్దుల నిర్ధారణ, అభ్యంతరాల పరిష్కారం, ప్రభుత్వ మార్గదర్శకాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి జల కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి-రీ సర్వే కార్యక్రమం భూ యజమానుల హక్కులను పరిరక్షించడంతో పాటు భూ వివాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సర్వే సమయంలో భూ యజమానులు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకొని అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.భూమి కొలతల విభాగం సహాయ సంచాలకులు శ్రీ కిషన్ రావు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల కొలతలు చేపడుతున్నామని, సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.తహశీల్దార్ శ్రీ గడ్డం సుధాకర్ మాట్లాడుతూ, భూ రికార్డులలో ఉన్న లోపాలను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వే బృందాలకు గ్రామస్థులు సహకరిస్తే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, డిప్యూటీ తహశీల్దార్ ఎ. శంకర్, గిర్దావర్-2 ఎన్. సత్యనారాయణ, ఏఈ, ఏఈఓ, జీపీఓ భాను ప్రసన్న, చందర్, రాజు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ శ్రీధర్, ఉప సర్పంచ్ ఆరెల్లి దివ్య, వార్డు సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ సభలో అధికారులు భూ భారతి-రీ సర్వేకు సంబంధించిన సందేహాలకు సమాధానాలు ఇచ్చి, భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సర్వేలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

